# కాంట్రాక్టు కార్మికులు సార్వత్రిక సమ్మె లో పాల్గొనండి

**బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పండి.**

**పది గంటల జీ.ఓ ను రద్దు చేయాలని డిమాండ్.**

**ఏఐటీయుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ. గౌస్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు జూలై 9 న జరిగే దేశ వ్యాప్త సమ్మె లో పాల్గొని కేంద్రం లోని బిజేపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ పేర్కొన్నారు. మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 వద్ద ఉన్న కాంట్రాక్టు కార్మికుల ను కలిసి అనంతరం మాట్లాడుతూ కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడాన్ని ఏఐటియుసి తో పాటు వివిధ యూనియన్ లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తే కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9 న దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు కలిసి సార్వత్రిక సమ్మె కు పిలుపు నిచ్చాయని ఆయన అన్నారు, కనుక సింగరేణి కాంట్రాక్టు కార్మికులు కూడా ఇట్టి సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జి.ఓ జారీ చేసిందని, దీనిని ఏఐటియుసి పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వెంటనే అట్టి జీ.ఓ ను రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాలుగో రోజు కొనసాగుతున్న ఐక్యత ఫౌండేషన్ ఉచిత కంటి వైద్యసేవలు

**కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు,వాటిని కాపాడుకోవడం మన బాధ్యత**

**ప్రారంభమైన కంటి శుక్లాల సర్జరీల ప్రక్రియ. మొదటి రోజు 28 మంది పేషెంట్లకు కంటి శుక్లాల సర్జరీలు**

**800 మంది కంటి శిబిరాన్ని సందర్శించగా,550పైగా కంటి పరీక్షలు నిర్వహణ**

**350 పైగా ఉచిత కంటి అద్దాల పంపిణి, 30 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**






**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లోఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో శంకర నేత్రాలయ వారిచే ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు నాల్గు రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్నాయి. శిబిరాన్ని సందర్శించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మనిషి శరీరంలో కళ్ళు చాలా ముఖ్యమైన అంశం అని, వాటిని నిర్లక్ష్యం చేయొద్దని,ఎలాంటి కంటి సమస్య ఉన్న పరిష్కారం చూపెడిశగా కంటి వైద్య శిభిరం సేవలు కొనసాగుతున్నాయని గత నాలుగు రోజుల నుండి దాదాపు 3000 మందికి పైగా కంటి శిబిరాన్ని సందర్శిచారని,2200 మందికి కంటి పరీక్షలు నిర్వహించండం జరిగిందని,వీరిలో 120 మందికి పైగా పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లు ఎంపిక చేయడం జరిగిందని,వీరితో పాటు దాదాపు 1300 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని,ఆదివారం వరకు కొనసాగనున్న ఉచిత కంటి శిభిరం సేవలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నరేందర్ గౌడ్,యూసఫ్ బాబా,గణేష్, యాదయ్య,రమేష్ నాయక్ శేఖర్ రాఘవేందర్ శ్రీపతి శ్రీను నాగిళ్ల శివ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటం పూలమాల వేసి నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేసిన, కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి, ఈ సందర్భంగా మాట్లాడుతూ ,పేద ప్రజల కోసం దివంగత నేత ప్రవేశపెట్టిన పథకాలు ఉదాహరణ, జల యజ్ఞం, రైతు బాంధవుడు, రైతుల రుణమాఫీ చేసిన మహానేత, రైతుల కోసం ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టిన నాయకుడు ,పేద ప్రజల ఆరోగ్యంగా ఉండాలి అని ఆరోగ్యశ్రీ తెచ్చిన మహా నాయకుడు,ఆపదలో ఉన్న వారిని హాస్పిటల్లో చేర్చడానికి 108 సృష్టికర్త, పేద ప్రజలు హాస్పిటల్ పోవడానికి ఇబ్బందుల అవుతున్నాయని 104 తెచ్చిన గొప్ప నేత దివంగత ముఖ్యమంత్రి గౌరవ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు, అజీజ్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎం.డి. ఆరిఫ్, నాయకులు తిరుపతిరెడ్డి, టి కృష్ణయ్య గౌడ్, రాజు, రవీందర్ గౌడ్,ఎండి అబ్బాస్ ,సయ్యద్ గౌస్, బొడ్డుపల్లి బాలస్వామి, చిలకమ్ రవి,చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, తుపాకుల పవన్, రహమత్ (చోటు) తుపాకుల శంకర్, ఆఫ్తాబ్, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో వసతులు లేవు ఎంపీడీవో కు ఫిర్యాదు



**అగ్నిధారా న్యూస్ కమాన్ పూర్** కమాన్పూర్ మండల కేంద్రంలోని కేశవ నగర్ లో జంగాపల్లి నర్సమ్మ అనే వృద్ధురాలు చనిపోతే స్మశాన వాటిక దగ్గర అంతక్రియలకు వెళితే అక్కడ కనీస సౌకర్యాలు కూడా లేవని కేశవ నగర వాసులు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు స్నానం చేయడానికి పంపు వేయమని గ్రామపంచాయతీ సిబ్బందిని కోరితే పట్టించుకోలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి ఫోన్ చేసి అడుగుతే కనీసం సమాధానం చెప్పకుండా ఫోన్ కట్ చేసి స్విచ్ ఆఫ్ చేసుకున్నాడని వారు ఆరోపించారు వారు ఇంత బాధ్యత రహితంగా సిబ్బంది ఉంటే ప్రజలకు ఏం సేవ చేస్తారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ విషయంపై ఎంపీడీవో లలిత స్పందిస్తూ సిబ్బందిపై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జంగాపల్లి అజయ్ శ్రీనివాస్, సది అనిల్, తిరుపతి, శ్రీనివాస్, వెంకటేష్, సతీష్, శేఖర్, సాయి ఉన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో.. ఆవులు, గేదెలు వదలరాదు..

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 8** మందమర్రి మున్సిపల్ కమిషనర్ మందమర్రి పట్టణంలోని ఆవులు,మరియు బర్రెల యజమానులకు తెలియజేయునది ఏమనగా. మీరు బహిరంగ ప్రదేశాల్లో మీ ఆవులను మరియు బర్రెలను వదలుట వలన,అవి రహదారుల పై తిరుగుతూ.. వాహనదారులకు ఆటంకంగా మారి, ప్రమాదాలకు దారితీయుచున్నవి. కావున,మీరు మీ ఆవులు మరియు బర్రెలను రహదారుల పైకి రాకుండా జాగ్రత్తలు తీసు కోవలెను. ప్రస్తుతం రహదారులపై ఉన్న ఆవులు మరియు బర్రెలను సంబంధిత యజమానులు 24 గంటల లోపు తీసుకుపోవలెను.ఆ విధంగా చేయకపోతే,ఆ ఆవులను మరియు బర్రెలను గోశాలలకు తరలించుట జరుగుతుంది.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపులు

**అన్ని అర్హతలు ఉన్న రాని కొన్ని ప్రభుత్వ పథకాలు..**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం జూలై 8** మంచిర్యాల జిల్లా, మందమర్రి లోని నిరుపేద కుటుంబంలో నివసిస్తున్న,మేకల శ్రీనివాస్ వయసు 70 సంవత్సరాలు.సన్నాఫ్ రాజయ్య తను మూడవ జోన్ మందమర్రి లో ఉంటున్నారు.కొన్ని సంవత్సరాల క్రితం శ్రీనివాస్ కాలు ఇన్ఫెక్షన్ కావడంతో గాంధీ ఆసుపత్రిలో తన కాలుని తీసివేయడం జరిగింది.తన భార్య కరోనా సమయంలో 2020 సంవత్సరంలో చనిపోవడం జరిగింది.దంపతుల ఇద్దరికీ పాప బాబు జన్మించగా భార్య మరణాంతరం రమేష్,ఆర్థికంగా పిల్లలని పోషించేశక్తి లేక తన భార్య వాళ్ళ తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.తను ఒక్కడే మందమర్రి మూడవ జోన్ లో కిరాయి కి ఉంటూ..ఆర్థికంగా సహాయం గా వచ్చినటువంటి డబ్బులతో జీవనాన్ని కొనసాగిస్తున్నాడు.రమేష్ కు ప్రభుత్వం చేపట్టిన పథకాలలో పింఛన్,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాకపోవడం బాధాకరమని,అక్కడి ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

## ఆర్వో వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించండి.

**సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ డిమాండ్.**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా ప్రభావిత గ్రామమైన జనగామలో సింగరేణి యాజమాన్యం 2023 లో సుమారు ఆరున్నర లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను నిర్మించి, ప్రారంభించినప్పటికిని, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల తాళం వేసి నిరుపయోగంగా ఉంచారని, తక్షణమే ఇట్టి ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఏమైనా మరమ్మతు లు ఉంటే చేసి ఉపయోగం లోకి తెచ్చి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జనగామ లోని మూసివేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం బొగ్గు తవ్వకాల కోసం సమీప గ్రామాల భూములను స్వాధీనం చేసుకుని, గ్రామాల్లో అభివృద్ధి పై నిర్లక్ష్యం చేస్తుందని ఆయన ఆరోపించారు. గ్రామ ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని ఆయన ఆరోపించారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి నిరుపయోగంగా ఉన్న ఆర్వో వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభించి ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

